**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   బుధవారం 12 మార్చి 2025   పేజీలు : 4 వేల : 2.00


## ప్రధాని మోదీ మారిషస్ పర్యటన



రెండురోజుల పర్యటన కోసం మారిషస్ చేరుకున్నారు ప్రధాని మోదీ. ఆయన మారిషస్‌కు వెళ్లడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. పోర్ట్ లూయిస్‌లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది.అక్కడి మహిళలు సాంప్రదాయ బీహారీ భోజ్‌పురి సంగీతం 'గీత్ గవాయ్'తో ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. మారిషస్ జాతీయ దినోత్సవంలో పాల్గొనడానికి మోదీ మారిషస్‌కు చేరుకున్నారు. మారిషస్ ప్రధాని నవీన్ రాంగులామ్– మోదీని ఆహ్వానించారు. ప్రవాస భారతీయులను మోదీ కలుసుకున్నారు.మంగళవారం మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో సమావేశమయ్యారు మోదీ.. ఆయనకు పలు బహుమతులను ఇచ్చారు. మొదటిగా మారిషస్ అధ్యక్షుడికి మహాకుంభ్ నుంచి తీసుకొచ్చిన పవిత్ర గంగాజలాన్ని అందించారు. దీంతో పాటు పలు బహుమతులను కూడా అందజేశారు. అంతకముందు మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గోలంతో కలిసి సర్‌సీవూసాగర్ రామ్‌గులం బొటానికల్ గార్డెన్‌లో ఒక మొక్కను నాటారు ప్రధాని మోదీ. అలాగే బీహారీ సూపర్ ఫుడ్– 'మఖనా'ను కూడా మారిషస్ అధ్యక్షుడికి బహుమతిగా ఇచ్చారు మోదీ. అనంతరం మారిషస్ దేశాధ్యక్షుడు ఇచ్చిన ప్రత్యేక విందులో మోదీ పాల్గొన్నారు.మారిషస్ అధ్యక్షుడి భార్యకు బనారస్ శారీ బహుమతి.. దేశంలో ప్రసిద్ధి గాంచిన, వారణాసిలో పుట్టిన బనారస్ చీరను మారిషస్ ఫస్ట్ లేడీ బ్రిందాకు బహుమతిగా ఇచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. బనారస్ చీరలు భారత సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం. దాని చక్కటి పట్టు, సంక్లిష్టమైన బ్రోకేడ్‌లు, విలాసవంతమైన జరీ బోర్డర్ ప్రసిద్ధి గాంచాయి. ఈ అద్భుతమైన రాయల్ బ్లూ షేడ్‌లోని బనారస్ చీరను గుజరాత్‌లో దొరికే సడేలి పెట్టెలో పెట్టి బహుమతిగా ఇచ్చారు ప్రధాని మోదీ. సడేలి పెట్టెలు విలువైన చీరలు, నగలు లేదా స్మారక చిహ్నాలను పెట్టుకునేందుకు ఉపయోగిస్తుంటారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఐటీ సోదాలు




శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఐటీ సోదాలు మాదాపూర్‌లోని కార్పొరేట్ ఆఫీస్ సహా దేశవ్యాపంగా రెయిడ్స్ పలు రికార్డులు స్వాధీనం.ప్రముఖ విద్యాసంస్థల ఆర్థికలావాదేవీలపై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఫోకస్ పెట్టింది. ఆర్థిక సంవత్సరం, రాబోయే విద్యా సంవత్సరం నేపథ్యంలో ఫీజుల వసూళ్లు, ఐటీ చెల్లింపులపై ఆరా తీస్తోంది. ఇందులో భాగంగా శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సోమవారం సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని శ్రీచైతన్య కార్పొరేట్ ఆఫీసు, ఏపీ, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, పుణే సహా దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సోమవారం తెల్లవారుజామున 6 గంటల నుంచి ఏకకాలంలో దాడులు చేసింది. కేంద్రబలగాల బందోబస్తు మధ్య సోదాలు జరిగాయి. మాదాపూర్‌లోని కార్పొరేట్ ఆఫీస్‌లో నగదు, హార్డ్‌డిస్క్‌లు, పలు బ్యాంకులకు చెందిన రికార్డులను స్వాధీనం చేసుకుట్టు తెలిసింది. ఐదు రోజుల సెర్చ్ వారెంట్‌తో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం.శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన గత ఐదు సంవత్సరాల ఐటీ చెల్లింపుల వివరాలతో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఫీజుల పెంపుతో పాటు అధిక మొత్తంలో అనధికారిక లావాదేవీలు చేస్తున్నట్టు గుర్తించారు. ఇందులో రెండు విధానాలను అవలంబిస్తున్నట్టు ఐటీ శాఖ అనుమానిస్తోంది. ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి తప్పించుకునే క్రమంలో అధికశాతం ఫీజులను నగదు రూపంలోనే వసూలు చేస్తున్నారని, అతి తక్కువ శాతం మాత్రమే ఆన్‌లైన్ పేమెంట్ విధానంలో వసూలు చేస్తున్నారని ఆధారాలు సేకరించినట్టు సమాచారం. ఇలా వసూలు చేసిన ఫీజులకు సంబంధించి ట్యాక్స్ చెల్లించకుండా ఎగవేసినట్లు ఐటీ సోదాల్లో బయటపడినట్టు తెలిసింది. ఈ క్రమంలో కూడా తనిఖీలు కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ



ఇంటి స్థలం మ్యుటేషన్ లో లంచం డిమాండ్ చేసి బాధితుడి వద్ద నుంచి రూ. 12 వేలు లంచం తీసుకుంటూ మెదక్ మున్సిపల్ రెవెన్యూ అధికారి ఏసీబీకి చిక్కిన ఘటన మంగళవారం జరిగింది.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మెదక్ పట్టణం కు చెందిన శైలజ కు సర్వేనెంబర్ 505/1/2 లో 605 గజాల ఇంటి స్థలం ఉంది. భూమి మ్యుటేషన్ కోసం గత నెలలో దరఖాస్తు చేసింది. కానీ మ్యుటేషన్ కోసం మున్సిపల్ ఆర్ ఐ జానయ్య ను సంప్రదించగా పని చేయలేదు. దీంతో పలు మార్లు అతని వద్దకు వెళ్లిన ప్రయోజనం కలగలేదు.దీంతో విషయం సోదరుడు ధర్మకారి శివకుమార్ కు చెప్పడంతో మున్సిపల్ ఆర్ ఐ వద్దకు వెళ్లి మ్యుటేషన్ చేయాలని కోరగా అందుకు రూ. 20 వేలు ఇవ్వాలని డిమండ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు రూ.12 వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. ప్రభుత్వ అధికారి లంచం అడగడంతో శివకుమార్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వివరాలు సేకరించిన ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం బాధితురాలు సోదరుడు శ్రీనివాస్ తో కలిసి వెళ్లారు. జానయ్య కు రూ. 12 వేలు లంచం ఇవ్వగా సదరు అధికారి ఆ డబ్బులను ప్యాంట్ జేబులో పెట్టుకున్నాడు. అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకొని ఆర్ ఐ లంచంగా తీసుకున్న డబ్బులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో, ఇన్స్పెక్టర్స్ రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. లంచం అడిగితే సంచారం ఇవ్వండి: ఏసీబీ డీఎస్పీ..ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఏసీబీ కి సమాచారం ఇవ్వాలని ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. జిల్లాల్లో ఎక్కడ ఏ ప్రభుత్వ అధికారులైన లంచం అడిగితే 9440446106 తమకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## లిఫ్ట్ వచ్చిందనుకుని డోర్ ఓపెన్..

## సిరిసిల్లలో పోలీస్ కమాండెంట్ మృతి




లిఫ్ట్ ప్రమాదంలో పోలీస్ కమాండెంట్ మృతి చెందాడు.లిఫ్ట్ వచ్చిందనుకుని లోపలికి వెళ్లడంతో ఒక్కసారిగా కిందపడిపోవడంతో కమాండెంట్ మృతి చెందాడు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసలేంద జరిగిందంటే జిల్లా కేంద్రంలోని 17 వ పోలీస్ బెటాలియన్ కు చెందిన కమాండెంట్ తోట గంగారాం(58) తన ఫ్రెండ్ ఇంటికి డిన్నర్ వెళ్లాడు. డిన్నర్ చేశాక లిఫ్ట్ దగ్గర వెయిట్ చేశాడు. లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్ళడంతో థర్డ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్ ఫోర్ లో ఉన్న లిఫ్ట్ పై పడిపోయాడు గంగారాం. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడి చేరుకొని తాళ్ల సాయంతో గంటపాటు శ్రమించి తీవ్రంగా గాయపడ్డ గంగారాంను బయటకు తీశారు.వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అయితే ఆసుపత్రికి తరలించే లోపే గంగారం మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి, భార్య రేఖ ఒక కొడుకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గంగారాం స్వస్థలం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామం. కుటుంబ పెద్ద దిక్కు గంగారాం మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోస్టుమార్టం అనంతరం స్వగ్రామానికి గంగారం మృతదేహాన్ని తరలించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### మాది ఫామ్ హౌస్ లో పడుకునే ప్రభుత్వం కాదు

## ప్రజా ప్రభుత్వం మంత్రి పొంగులేటి




గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలా మాది ఫామ్ హౌస్ లో పడుకునే ప్రభుత్వం కాదని.. ప్రజా ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. బీఆర్‌ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. అప్పులు తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. 56 నియోజకవర్గాలలో రెండు కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు. ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంపై ఉందని చెప్పారు. ఇసుక తరలింపుపై అభ్యంతరాలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు సూచించారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మాణం చేయలేదని.. ఎక్కడ చూసినా మొండి గోడలు, అసంపూర్తి నిర్మాణాలేనని విమర్శించారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గర్వంగా చెప్పారు.

# గజ్వేల్ లో నిర్మిస్తున్న వాసవి కమలం దేవాలయం



**గజ్వేల్ మార్చు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి కమలం దేవాలయం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి మంగళవారం గజ్వేల్ లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు చేకూర్చే విధంగా కృషి చేసి ఆర్యవైశ్యులకు అండగా నిలిచి ఆర్యవైశ్య భవనం కోసం కేటాయించిన స్థలంలో ఆర్యవైశ్య భవనం మరియు శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం కొనసాగుతుందని, ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని, ఆలయ నిర్మాణానికి ఇంకా దాతల అవసరం ఎంతో ఉందని, శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

# అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ



**గజ్వేల్ మార్చు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ ఈరోజు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని,ప్రతి వారం పులిహోర పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు మా తండ్రి కీర్తిశేషులు అయిత నాగయ్య జ్ఞాపకార్థం పులిహోర పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భద్రయ్య, నోముల మహేందర్,కైలాస ప్రశాంత్, రవి, గంప సాయి, సిరిపురం సత్యనారాయణ,రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలి

**వాజేడు మార్చి 11 మనవార్త**



బొమ్మనపల్లి గ్రామంలో మాతా శిశు సంరక్షణ వైద్యాధికారినీ యోహిత, ప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారిని గ్యానస,స్టాఫ్ నర్స్ అనూష బొమ్మనపల్లి గ్రామంలో ఎండాకాలంలో వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలని, గ్రామంలో గర్భవతులను పరీక్షించి వయసు పైబడిన వారిని ఇంటి వద్దకెళ్లి వైద్య పరీక్షలు చేసి మధుమేహం,రక్త పోటు ఉన్నవారు తప్పనిసరిగా నెలసరి మందులు వాడాలని గ్రామంలో ఆశా కార్యకర్త ద్వారా మీకు మందుల అందిస్తామని వైద్యాధికారులు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతా శివ సంరక్షణ వైద్యాధికారి యోహిత,పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస, స్టాఫ్ నర్స్ అనూష గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

**-రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి /11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ మంగళవారం రోజు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును ఎల్బీనగర్ లోని సిపి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరి రక్షణకు కృషి చేయాలని , నేరశాతం తగ్గింపుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కమిషనర్ డిసిపి సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని , మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**-మహిళలను సన్మానించిన డి ఎం హెచ్ ఓ మనోహర్..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు మహిళా దినోత్సవ వేడుకలను ఆశా కార్యకర్తల ద్వారా మహిళా ప్రోగ్రాం అధికారులు , మహిళా సిబ్బంది అందరికి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మనోహర్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సాయి శోభ , ప్రోగ్రాం అధికారి డాక్టర్. శిల్పని డాక్టర్ యశోద , డాక్టర్. వీణలకు సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డిఎంహెచ్వో మనోహర్ మాట్లాడుతూ అత్యధికంగా మహిళలు ఉన్న శాఖ ఆరోగ్యాశాఖ అయినందున ఎంతో మనో దైర్యం తో సేవలు అందిస్తున్న మహిళలతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని , తమ సిబ్బంది కరోనా టైం లో కూడా ఎంతో ధైర్య సాహసాలతో పనిచేసారని , ఇక ముందు కూడా అలాగే సేవలు అందిచలని కోరారు. హెచ్ ఈ వసంత , డిపిహెచ్ఎన్ సత్యవతితో పాటు వివిధ మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. డాక్టర్ డి ఈ ఎం ఓ అంజయ్య , హెచ్ ఈ సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి

**- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ...**



**ములుగు మార్చి 11 మనవార్త**

మంగళవారం రోజున ఎస్ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం,బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని,చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం,పసుపు,మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను,రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు,గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు,గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చాలీచాలని జీతాలతో సేవ చేస్తున్నాం మెప్మా ఆర్ పి లు



**గజ్వేల్ మార్చు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

**- కావాలని మాపై దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం....**

**- మీడియా ముందు ఆధారాలతో నిరూపించండి.....**

**- గజ్వేల్ లో మెప్మా ఆర్పిల మీడియా సమావేశం....**

చాలీచాలని జీతాలతో అధిక పనిని చేస్తూ ప్రజలకు అధికారులకు వారిదిగా ఉన్నామని మెప్మా ఆర్పీలు పుట్ట సుభద్ర, జ్యోతి అన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణ ఆర్పిలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు చెప్పిన ఎంత పనైనా చేస్తున్నామన్నారు మాపై పనిగట్టుకుని బద్నాం చేసే విధంగా దుష్ప్రచారం చేసేందుకు కొందరు వ్యక్తులు పేపర్లో ప్రచారం చేశారన్నారు ఇటీవల పలు వార్తాపత్రికలలో ప్రచురితమైన ఆర్పీల దారుణాలు డ్వాక్రా గ్రూపులో లోన్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందే అనే పదాలు పూర్తిగా అబద్ధం అన్నారు అబద్ధాలు చెప్పి పేపర్లో ముద్రించేటట్టు కహానీలు చెప్పారన్నారు ఏ ఒక్కరి దగ్గర నుండి ఒక్క రూపాయి వసూలు చేసిన శిక్ష అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు నెలకు 6000 జీతాలతో కాలం వెళ్లదీస్తున్న మాకు సమాజంలో తలెత్తుకొని తిరుగ లేకుండా దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. పేపర్లో ఫోటోలో ఉన్న వ్యక్తులలో లోన్ కోసం సంఘంలో ఉన్నది ఒక వ్యక్తి అని మరొక వ్యక్తికి సంఘంతో సంబంధం లేదని స్పష్టం చేశారు లోన్ల విషయంలో సమయానికి రాకుండా సభ్యులతో కలవకుండా లోన్ తీసుకోకపోవడం వారి మిస్టేకే అన్నారు. బ్యాంకు అధికారికి ఫోన్లు చేసి లోను ఆపాలని మేము వచ్చేంతవరకు ఇవ్వవద్దని చెప్పింది వారేనన్నారు అన్నీ చేసి మాపై బురదజల్లే పని గత తొమ్మిది నెలల నుండి జరుగుతూనే ఉందన్నారు మీడియా ముఖంగా ప్రతి పార్టీలు ఎలాంటి డబ్బులు వసూళ్లకు పాల్పడలేదని అలా ఆధారాలతో సహా నిరూపించాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో తమపై దుష్ప్రచారం చేసిన వారిపై ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పిలు కల్పన మనోహరి సంధ్యారాణి బాలమణి పావని కృష్ణ లీల లావణ్య సుధారాణి భవాని అరుణ రజిని మమత వర కుమారి ఫాతిమా మసూదన్నిసా లక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సాగు సంక్షోభం....

**-సాగునీరు అందక ఎండిపోతున్న పంటపొలాలు...**

**-ప్రజా పాలనలో ఆందోళన చెందుతున్న రైతన్నలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సమస్యల చక్రబంధంలో చిక్కుకుని రైతు విలవిలలాడుతున్నాడు. ఎన్నికల్లో రైతు భరోసా పేరిట హామీలతో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ..అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా రైతులను విస్మరిస్తున్నది..పంట సాగుకు నీరందక..కాంగ్రెస్ అసమర్ధ పాలన కారణంగా పంటలు ఎండుతున్నాయి. ఎండిన పంటపొలాలను పశువుల మేతకు వదిలి పెట్టి , పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు దీనంగా చూస్తున్నారు. యాదగిరి గుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు , సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు సాగు నీరందక రైతులు ఆగమవుతున్నారని , పొలాలు ఎండుతున్న కాంగ్రెస్ సర్కారుకు , స్థానిక శాసనసభ్యులుకి పట్టదా. అని..ఎండిన వరి చేలకు ప్రభుత్వ ఎకరాకు రూ. 25వేల నష్ట పరిహారాన్ని అందజేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# గౌస్ నగర్ గ్రామానికి నీటిని అందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బస్వాపురం ప్రాజెక్టు నుంచి వరంగల్ హైవే వద్ద దీప్తి హోటల్ కటింగ్ చేసి త్వరగా గౌస్ నగర్ చెరువును నింపాలని కోరుతూ మంగళవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గౌస్ నగర్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గౌస్ నగర్ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టు నీళ్ళు త్వరగా గౌస్ నగర్ గ్రామానికి అందించాలని , సాగు త్రాగునీటికి ఇబ్బంది కాకుండా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. చందుపట్ల బ్యాంకు సంబంధించి రైతు రుణమాఫీ కి రావాల్సిన డబ్బులు వచ్చేలా చూడాలని కోరారు. గౌస్ నగర్ గ్రామ సమస్యలపై అనిల్ కుమార్ రెడ్డితో చర్చించారు. గౌస్ నగర్ గ్రామానికి మౌలిక వసతులు అనగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీరిక మల్లారెడ్డి , శ్రీ గోపాలకృష్ణ సంఘం అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక మహేష్ , నాయకులు గడసందుల శ్రీనులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సాగు సంక్షోభం....



**-సాగునీరు అందక ఎండిపోతున్న పంటపొలాలు...**

**-ప్రజా పాలనలో ఆందోళన చెందుతున్న రైతన్నలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** సమస్యల చక్రబంధంలో చిక్కుకుని రైతు విలవిలలాడుతున్నాడు. ఎన్నికల్లో రైతు భరోసా పేరిట హామీలతో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ..అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా రైతులను విస్మరిస్తున్నది..పంట సాగుకు నీరందక..కాంగ్రెస్ అసమర్ధ పాలన కారణంగా పంటలు ఎండుతున్నాయి. ఎండిన పంటపొలాలను పశువుల మేతకు వదిలి పెట్టి , పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు దీనంగా చూస్తున్నారు. యాదగిరి గుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు , సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు సాగు నీరందక రైతులు ఆగమవుతున్నారని , పొలాలు ఎండుతున్న కాంగ్రెస్ సర్కారుకు , స్థానిక శాసనసభ్యులుకి పట్టదా.అని.ఎండిన వరి చేలకు ప్రభుత్వ ఎకరాకు రూ. 25వేల నష్ట పరిహారాన్ని అందజేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు కేటీఆర్ చిరు కానుక



**గంభీరావుపేట మార్చి 11 మనవార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా: గంభీరావుపేట మండలంలో పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా పెన్నులు, పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం మండలాధ్యక్షుడు వెంకటస్వామి. పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు మాజీ ఉపసర్పంచ్ నాగరాజ్ నాయకులు అభిలాష్ లింగం యాదవ్, ఎగదండి స్వామి, హైమద్, రెడ్డి మల్ల రాయనర్స్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నా విజయం కార్యకర్తలకు అంకితం



**-ఎమ్మెల్సీ సీహెచ్ అంజిరెడ్డి...**

**జహీరాబాద్, మార్చి 11(మన వార్తా):** నేను విజయం సాధించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవిని బిజెపి కార్యకర్తలకు అంకితం చేస్తున్నానని ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి వచ్చిన ఎమ్మెల్సీని బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. హుగ్గేల్లి వై జంక్షన్ నుండి మానస దేవి ఆలయం వరకు ద్విచక్రాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్, 317 సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ముత్తిరెడ్డి, జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, మల్లికార్జున పాటిల్, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, బక్కయ్య గుప్తా, సుధీర్ బండారి, జనార్దన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**- ఏ ఐ టీ య ు సీ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కార్మికులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 11 (మన వార్త ప్రతినిధి )** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని, డిస్ట్రిబ్యూషన్ వద్ద కనీస సౌకర్యాలను కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు.మంగళవారం నాడు బంగ్లోస్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టొఫర్ లు మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం డైరెక్టర్స్ బంగ్లా వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస సౌకర్యాలులో భాగంగా ప్రతిరోజు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించాలని, బాత్రూంలు,వెహికల్ స్టాండు,డిస్ట్రిబ్యూషన్ పాయింట్ కి షెల్టరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సుదూర ప్రాంతాల నుండి పనులు చేయడానికి విచ్చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు.వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సివిల్ అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్,ఏ రాజు, చుక్కయ్య,కళ్యాణ్, కృష్ణమూర్తి,మణెమ్మ, ఆదిలక్ష్మి,సుజాత,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉండి 5000 ఆర్థిక సాయం



**మార్చి 11 మన వార్తా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వెల్దండ గ్రామానికి చెందిన వ్యక్తి జంగిలి ఈదమయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్ని విధాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం5000. రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్. మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్. కుడుముల శ్రీనివాస్ రెడ్డి. జంగిలి ప్రసాద్ .వెల్దండ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్ సతీష్. బద్కం గణేష్ . జంగిలి ప్రవీణ్. సుమన్. కె వెంకటయ్య. రవికుమార్. మల్లేష్.తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగీరీశునికి సహస్ర నామార్చన సేవ....



**-నాయినానందకరంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం..**

**-శోభాయ మానంగా తిరువీధి ఉత్సవ సేవ..**

**-సహస్రదీప కాంతుల నడుమ భక్తులకు దర్శనమిచ్చిన స్వర్ణగీరీశుడు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కైంకర్యములలో భాగంగా మంగళవారం రోజు ప్రాతః కాలంలో సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 5:45 నిమిషాలకు స్వామివారికి నిత్యారాధన నిమిత్తం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకురావడం జరిగింది. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.లోక కళ్యాణం కోసం అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దే దివ్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకుని దివ్యానుభూతిని పొందారు. నేడు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

# రేవంత్ సర్కార్ నిర్ణయం మార్చుకోవాలి....



**మార్చి 11 మనవార్త ప్రతినిధి**

**-ఫ్యూచర్ సిటీ పేరుతో ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ సంస్థలో కొన్ని గ్రామాలకు అన్యాయం..**

**-రంగారెడ్డి జిల్లాలో కలిసిన ఆ నాలుగు మండలాలను కలిపి కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలి..**

**-సర్కార్ నిర్ణయం మారకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం..**

రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాల వల్ల రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కడ్తాల్, యాచారం, మంచాల, ఆమనగల్లు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం లలోని రెవెన్యూ గ్రామాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కొరకు కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుందని ఆయన అన్నారు. ఆనాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలలోని నాలుగు మండలాలు అయినా ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి రంగారెడ్డి జిల్లాలో కలవడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుతం ఆ నాలుగు మండలాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ , వినతి పత్రాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను మైసిగండిలో స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సమస్య పైన ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలని సూచించారు. ఒకవేళ తమ డిమాండ్ నెరవేరకపోతే ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి యాదయ్య తులసి రామ్ నాయక్ శ్వేతాబునాథ్ హరిచంద్ నాయక్ లోకేష్ నాయక్ భారతమ్మ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసిలు సువాలి పంతు సరితా పంతు ప్రియా రమేష్ సాయిలు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు బాబా రామచంద్రయ్య సిహెచ్ మహేష్ శ్రీకాంత్ జంగయ్య పాండు శ్రీను గోపాల్ జైపాల్ పాండు రవి వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డెలివరీ కోసం తీసుకెళ్తే చంపేశారు...




డాక్టర్ల నిర్లక్ష్యంతోనే చనిపోయిందని ఆరోపిస్తూ బాలింత కుటుంబ సభ్యులు వరంగల్ సిటీలోని క్యూర్ వెల్ ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు వెళ్లి నచ్చజెప్పి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగెం మండలం గవిచర్లకు చెందిన జింకల రాజు భార్య ప్రవళిక(25) గర్భిణి అయినప్పటినుంచి క్యూర్ వెల్ ఆస్పత్రిలో హెల్త్ చెకప్ చేయించుకుంటోంది. ఆదివారం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు క్యూర్?వెల్?ఆస్పత్రికి తీసుకెళ్లారు. సోమవారం ప్రవళికకు డాక్టర్లు సర్జరీ చేసి డెలివరీ చేయగా పాప పుట్టిందని, తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని కుటుంబసభ్యులకు చెప్పారు.అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రవళికకు తీవ్ర రక్తస్రావం అవుతుందని, బ్లెడ్ తీసుకురావాలని వైద్య సిబ్బంది సూచించారు. వెంటనే రాజు ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ లో నాలుగు యూనిట్ల ఏ పాజిటివ్ బ్లడ్ కొని తీసుకెళ్లి ఇచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో ప్రవళిక కండీషన్ సీరియస్ గా ఉందని వైద్య సిబ్బంది చెప్పి అంబులెన్స్ లో సిటీలోని ఏకశిలా ఆస్పత్రికి తరలించారు. అక్కడికి వెళ్లి సీపీఆర్ చేస్తుండగా ప్రవళిక చనిపోయిందని డాక్టర్లు ఆమె కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో ప్రవళిక మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని భర్త రాజు మట్టవాడ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. బాలింత మృతిపై ఎంక్వైరీ చేయించాలని వరంగల్ డీఎంహెచ్ ఓకు పోలీసులు లెటర్ రాశారు. విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని డీఎంహెచ్ ఓ డాక్టర్?సాంబశివరావు తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు.

## గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జె. సుధారాణి ని
# ఆల్వాల్ లో మర్యాద పూర్వకంగా కలిసి అందించిన ఓదెల నరేష్



**వేములవాడ మార్చి 11 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో జరిగే స్వయంభు వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు శంకర ఫౌండేషన్ అధ్యక్షురాలు జె.సుధారాణి హాజరు కావాలని వేములవాడ నుండి అల్వాల్ సుధారాణి నివాసం కి వెళ్లి మీరు తప్పకుండా గర్శకుర్తి లో జరిగే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని చెప్పిన వికలాంగుడు ఓదెల నరేష్.అలాగే ఈ నెల 10-03-2025 నుండి 15-03-2025వరకు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుగుతాయని వికలాంగుడు ఓదెల నరేష్ వివరించారు. 10-03-2025 సోమవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణము జరుగుతుందని 14-03-2025 సోమవారం రోజున శేష వాహనంపై డో లోత్సవము శకటోస్తవంలి (సాయంత్రం బండ్లు తిరుగుట)15-03-2025 శనివారం ఉదయం 6 గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం గర్శకుర్తి గ్రామంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా జరుగుతుందని.జె సుధారాణి కి చెప్పిన వికలాంగుడు ఓదెల నరేష్.ఈ భగవంతుడు సేవలో మీరు దర్శించి స్వామివారి కృపకు హాజరు హాజరు కావాలని కోరిన ఓదెల నరేష్.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పరిశీలన...



**-త్రాగు నీటి సమస్య....**
**-మండల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం..**
**-25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి..**


**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి.మంగళవారం రోజు జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియ , త్రాగు నీటి సమస్య పై పంచాయతి సెక్రటరీలు , ఎపివో , ఏ ఈ మిషన్ భగీరథ సమీక్షించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి , సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని , సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని , ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రో-రాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా గురించి సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ , అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని , చేతి పంపులు , బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని , రెండు రోజుల్లో అన్ని చోట్ల మరమ్మతు పనులు పూర్తి కావాలని గడువు విధించారు. స్థానికంగా ఉండే ప్లంబర్లు పట్టణం అనే తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు , మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని , ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని , ఓపెన్ బావులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో ఏ బి సి కరెంట్ స్విచ్ ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక్క పంచాయతి సెక్రటరీలు మీ గ్రామములో తాగు నీటి సమస్యలు రావద్దని ముందస్తు ఏర్పాటు లు చేసుకోవాలి తెలిపారు. ప్రతి గ్రామములో నర్సరీల టార్గెట్ 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి జామ , మందార , దానిమ్మ , మునగ చెట్టు పూల మొక్కలను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , తహసీల్దార్ , ఎంపిడిఓ సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రూప్-2 యువకుడికి సన్మానం



**ఇల్లంతకుంట మార్చి 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామానికి చెందిన గొట్టిపర్తి రాకేష్ (26) అనే యువకుడికి మంగళవారం రోజున విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో స్టేట్ 24 వ ర్యాంక్ సాధించడంతో ఇల్లంతకుంట మండల అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు,పీ.ఆర్.వో బండారి నర్సయ్య,జాయింట్ పీఆర్వో పర్స ఐలయ్య, మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్,అలయన్స్ క్లబ్ సభ్యులు కోహెడ భాస్కర్,కాసుపాక శంకర్,బొంగోని సత్యం,కీసరి కనుకయ్య,నార్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజాగౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ మార్చు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం గజ్వేల్ లో అంగరంగ వైభవంగా రాజా గౌడ్ అభిమానులు నిర్వహించారు, వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేకు కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాజా గౌడ్ అభిమానులు మాట్లాడుతూ, వ్యాపార రాజకీయరంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజా గౌడ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి వివాహ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగింది అన్నారు.

## యువతకు ఆదర్శం దురిశేటి సాయి నరసింహ జన్మదిన వేడుకలు



-తనకు సహకరించిన తల్లిదండ్రులకు,గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటా..

**వేములవాడ,మార్చి 11( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ బి.సి (విశ్వబ్రాహ్మణ)కులానికి చెందిన దురిచేటి సాయి నరసింహ వేములవాడ పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి వెనకాల తన సొంత ఇంటి నివాసంలో ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో తన జన్మదిన వేడుకలు సందర్భంగా ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా మొక్కలు నాటి తన జన్మ దినోత్సవాన్ని అందరితో పంచుకున్నారు.తన జీవితం చిన్నప్పటినుండి ఎన్నో ఒడిదుడుకులు దాటుకొని ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నారని అన్నారు. తన చిన్ననాటి జీవిత విషయాలను గుర్తు చేసుకొని వేములవాడలోని చెక్కపల్లి బస్టాండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని తదుపరి తన ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిచేసుకుని ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీ సికింద్రాబాద్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకున్నానని అన్నారు. ఇప్పటివరకు సహకరించిన నా తల్లిదండ్రులకు నా గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అలాగే నా పై చదువులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని మన రాష్ట్ర,దేశ అభివృద్ధి కొరకై అన్ని విధాలుగా నా ఆలోచనలు నా చదువును నా దేశానికి అంకితం చేస్తాను అని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ..



**జమ్మికుంట, మార్చి 11( మన వార్త ప్రతినిధి):**
యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం మరియు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కెల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని 10 వ తరగతి తోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు. అదే విధంగా పదవ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ పదవ పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట మండలం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా 10/10 సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురి సదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుకా, ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్, మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్,చెన్నవేనా రమేష్, శనిగరపు తరుణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్, దిడ్డి రాము, శ్రీహరి దొడ్డే నవీన్, ఏభూషి అజయ్, పాతకాల రమేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీలు,420 హామీలు బూటకపు మాటలతో
# కాంగ్రెస్ నేటికీ ప్రజలను మోసం చేస్తుంది



**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**వీణవంక, మార్చి 11, ( మన వార్త ప్రతినిధి):**
వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులను గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను, ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మరుగుదొడ్లు, డంపు యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరుగ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు, ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను, మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, గొడుగు వినోద్, శ్రీనివాస్ యాదవ్, దాసరి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ కొండల్ రెడ్డి, ముత్యాల రవీందర్, తిరుమల్, మారం తిరుపతిరెడ్డి, హరీష్ , ఉట్ల కుమార్, మహంకాళి శ్రీనివాస్, కర్రె నాని, మోటం శ్రీనివాస్, పూదరి అనిల్, కర్ర రమణారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, గూడపు శివ, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.